


2014 జనవరి 03

## అల్లారుముద్దు తండ్రితో, అతి అల్లారుముద్దు పిల్లవాని యొక్క ఆత్మిక సంభాషణ

### స్మృతికి రావలసిన మొదటి విషయము

నేను నా కళ్ళు తెరిచిన మొదటి క్షణం, నేను ఒక ఆత్మ అని భావిస్తాను: నేను మధురమైన ఇంటి నుంచి, ఈ ప్రపంచానికి ప్రకాశం యొక్క వెలుగులు ఇవ్వడానికి వచ్చాను.

### నేను ఎవరు?

నేను బాబా యొక్క అతి అల్లారుముద్దు సంతానమును. బాబాకు నాతో పవిత్రమైన మరియు లోతైన స్నేహం ఉంది. ఈ ఆత్మిక ప్రేమను నా స్మృతిలోకి తీసుకురావడంతో, నా హృదయం తేలికగా మరియు మనస్సు శాంతిగా తాయారు అవుతుంది.

### నేను ఎవరికి చెందుతాను?

బాబా తో ఆత్మ యొక్క సంభాషణ:

మధురమైన బాబా.. గుడ్ మోర్నింగ్..

నా బాబా, మధురమైన బాబా, ప్రియమైన బాబా (మేరా బాబా,మీటా బాబా, ప్యారా బాబా)..ఈ పాట వింటూనే నాలో చైతన్యం కలుగుతుంది. ఈ అవినాశి గీతాన్ని నిరంతరం పడుతూ ఉంటే , నేను ముందుకు వెళుతూ ఉంటానని నాకు తెలుసు.

అత్మతో బాబా యొక్క సంభాషణ:

మధురమైన పిల్లవాడా..లేచి నాతో కుర్చో...

మధురమైన అల్లారుముద్దు పిల్లవాడా! బాబా ప్రేమ యొక్క మధురమైన ధ్వని, ఎల్లప్పుడూ నీ చెవులలో వినిపిస్తూ ఉంటుంది. నీవు ఎల్లప్పుడూ బాబా యొక్క మహిమ మరియు నీ శ్రేష్ఠ జీవితం

యొక్క గీతాన్ని పడుతూ ఉంటావు. ఈశ్వరీయ జ్ఞానం మరియు సర్వ ప్రాప్తుల యొక్క గీతం కూడా ఎల్లప్పుడూ నీ హృదయంలో వినిపిస్తూ ఉంటుంది. నీవు స్వయానికి ఎల్లప్పుడూ ఈ మధుర సంగీతాన్ని వినిపిస్తూ వ్యర్థం నుంచి ముక్తులుగా అవ్వాలి.

### ప్రేరణ పొందుట:

నా మనస్సులో భౌతిక అలోచలను తీసివేసి.. మనస్సును శాంతి సాగరుడైన.. బాబా మీద ఏకాగ్రం చేస్తాను... బాబా నుంచి సేవ కొరకు పవిత్రమైన, ప్రేరణ కలిగించే సంకల్పాలను పొందుతున్నాను.

### బాబా నుంచి వరదానములను పొందుట:

సూక్ష్మ వతనంలో నా ఫరిస్తా స్వరూపాన్ని ధారణ చేస్తున్నాను.. బాబా యొక్క ప్రియమైన, పవిత్రమైన మరియు శక్తివంతమైన దృష్టి ద్వారా బాబా నాకు వరదానాలు ఇస్తున్నారు.

ఎలాంటి విఘ్నాలు వచ్చినా, నీవు ఆత్మిక ఇంద్రజాలకుడిగా(మెజిషియన్) అయ్యి, బాబాను మరియు నీ యొక్క ఫరిస్తా స్వరూపాన్ని ఆహ్వానిస్తున్నావు. ఈ యుక్తి ద్వారా నీవు మాయ యొక్క ప్రభావంలోకి రాకుండా, ఎల్లప్పుడూ ఉన్నతంగా ఎగురుతూ ఉంటావు.

### బేహద్ సూక్ష సేవ (చివరి 15 నిమిషాలు..)

నేను పై వరదానాన్ని దాతగా అయ్యి ఈ ప్రపంచానికి ఇస్తున్నాను. నేను ఈ వరదానాన్ని బాబా నుంచి తీసుకుని ఈ మొత్తం ప్రపంచానికి నా శుభ సంకల్పాలతో బహుమతి రూపములో ఇస్తున్నాను... నా ఫరిస్తా స్వరూపంలో ఈ భూప్రపంచాన్ని చుట్టి వస్తూ అత్మలందరికి ఈ వరదానాన్ని ఇస్తున్నాను.

### నిద్రకు ఉపక్రమించే ముందు:

నేను శబ్దానికి అతీతమైన స్తితిలో స్తితమౌతున్నాను. నేను మానసికంగా కాని, భౌతింగా కాని ఎవరికీ ఆకర్షితం కాలేదు కదా అని పరిశీలించు కుంటున్నాను. నేను ఎవరితోనైన అగౌరవంగా ప్రవర్తించానా? అని చెక్ చేసుకుంటున్నాను. ఒక వేళ అలా చేసి వుంటే బాబాకి చెబుతున్నాను. ఏవైనా భౌతిక ఆకర్షణలకు లేదా స్వార్థ ప్రయోజనాలకు లోను కాలేదు కదా? నేను చేసిన కర్మలను చార్ట్ లో రాసి 30 నిమిషాల యోగం ద్వారా ఆ కర్మల యొక్క ప్రభావాన్ని తొలగిస్తున్నాను. నేను శుద్ధమైన మరియు నిర్మలమైన హృదయంతో నిద్రిస్తాను.